దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

దేవాదాయ శాఖ మంత్రి ఆనంను కోరిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర, కొత్తూరు: నియోజక వర్గంలోని పలు దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కి వినతిపత్రా ఎమ్మెల్యే మామిడి గోవిందారావు అందజేశారు అయన వెంట కొత్తూరు టీడీపీ నేతలున్నారు నేరడి కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు అలగే కుంటిభద్ర శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఒక కోటి రూపాయిలు మంజూరు చేయాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని దేవాదాయా శాఖ మంత్రి అనం నారాయణ రెడ్డి ని కోరారు వినతులు కు మంత్రి ఆనం సానుకూలం స్పందించి నట్లు ఇక్కడ మీడియాకు టీడీపీ నేతలు తెలిపారు ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందా రావుతో పాటు కొత్తూరు టీడీపీ నాయుకులు పిఏసిఎస్ ఛైర్మన్ మాతల గాంధీ. ఆగతముడి మాధవ రావు. ఆగత ముడి అరుణ్ కుమార్, టి. తిరుపతి ఉన్నారు

రట్టినిలో పారిశుద్ధ్య శానిటేషన్ పనులు

విశాలాంధ్ర-మెలియాపుట్టి: గ్రామాలలో శాని టేషన్‌పనులపై దృష్టి సారించి పరిస రాలు పరిశుభ్రతతో పాటు గ్రామాలని పరి శుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యమంత్రి నా రా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు మామిడి గో విందరావుల పిలుపు మేరకు రట్టిని గ్రామం లో శానిటేషన్ పనులను చేపట్టారు. పంచా యితీలు శుభ్ర పరచాలని అధినాయకులు పిలుపునివ్వడంతో మెలియాపుట్టి మండల పరిధిలో గల రట్టిని గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ క్లీనింగ్ చేయడంతో పాటు డ్రైనేజీలు, నదికి వెళ్లే రహదారి, పంచాయతీ భవన ప్రాంతం, వాటర్ ట్యాంక్ ను శుభ్రపరుస్తూ శానిటైజేషన్ చేసి బ్లీచింగ్ సైతం చేసినట్లు రట్టిని సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సామ్యూల్, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, మీలా సింహాచలం, నరేష్, తరుణ్, చరణ్, మనోజ్, చైతన్య, యువకులు తదితరులున్నారు.

శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-హిర మండలం/పాతపట్నం: ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం పాత పట్టణం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి గాను మొదటి విడతగా రూ 50 లక్షలు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ క మిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఆది వారం మంజురు చేయించారు. పాతపట్నం నియోజక వర్గం లోని పలు దేవాలయాల నిర్మాణానికి, అభివృద్ధికి నిధు లను మంజూరు చేయించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

బుడగట్లపాలెంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర, ఎచ్చెర్ల: మండలం బుడగట్లపా లెంలో మహాలక్ష్మి లైఫ్ రే ఆసుపత్రి సౌజన్యం తో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. డాక్టర్ పప్పల సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు ప్రారంభించారు. వైద్యులు హేమంత్, శివ, రమణ, లక్ష్మణ తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందిని పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకార సంఘ నాయకుడు సీహెచ్. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఫుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకో వడా నికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే లి1100లి (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎర్రన్న విద్యా సంకల్పం గ్రూప్ డి మాక్ టెస్ట్ కు విశేష స్పందన



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎర్రన్న విద్యా సంకల్పం లో భాగంగా ఆర్.ఆర్.బి, గ్రూప్ డి అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నగరంలోని కాకినాడ ఆదిత్య కళాశాలలో జరిగిన మాక్ టెస్ట్ ను రాసిన విద్యార్థులు పరీక్ష నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్.ఆర్.బి, గ్రూప్ డి ప్రధాన పరీక్షకు సన్నద్ధం చేసే దిశగా మాక్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని, ఇందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కొద్ది రోజుల క్రితం నిర్వాహకులు ప్రకటన విడుదల చేశారు. ప్రకటన వేలువడటమే తరువాయి.. వెల్లువలా రిజిస్ట్రేషన్లు పోటెత్తాయి.. ఇందుకోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు అత్యంత పకడ్బందిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జిల్లాలో నిరుద్యోగాలకు ఉపాధి చేరువ చేసే మార్గాలను దగ్గర చేస్తున్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిఎస్సి, గ్రూప్స్, కానిస్టేబుల్, ఆర్.ఆర్.బి ఇలా పోటీ పరిక్షలు అన్నింటికీ సమాయత్తం అయ్యేలా యువతను సన్నద్ధం చేస్తున్నారు. తాజాగా ఆదివారం జరిగిన కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ లో మొత్తంగా 244 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్.ఆర్.బి కి తీసిపోని స్థాయిలో పరీక్షను నిర్వహించారని, ప్రశ్నాపత్రం కూడా ఆర్.ఆర్.బి స్థాయి విలువలతో ఉందని తెలిపారు. ప్రధాన పరీక్షలలో మంచి మార్కులు సాధించడానికి ఈ మాక్ టెస్టులు ఉపయుక్తంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇలాంటి పరీక్షను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సీలను విస్మరించిన వైసిపి

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ మెంబర్ తోట రాము

విశాలాంధ్ర ఆముదాలవలస గత పాలకులు ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి ఎస్సీ మానసిక స్థితిగతులను మార్చేసి 27 పథకాలను రద్దు చేశారు అని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ మెంబర్ తోట రాములు అన్నారు. పట్టణ పరిధిలో సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితవాడలలో మౌలిక వసతులు కల్పన కోసం కోటి రూపాయల నిధులను ఎమ్మెల్యే పి యు సి చైర్మెన్ కూన రవికుమార్ విడుదల చేయించారని తెలిపారు. ఇందుకు సంబంధించి 23 వార్డుల్లో దళితవాడలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అందించే 27 పథకాలను వైసీపీ రద్దు చేసిందని ఇప్పుడు కపట ప్రేమ చూపించి మా యస్సీ మా బీసీ అంటూ నినాదం ఎత్తుకుందని విమర్శించారు. కూన రవికుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారులతో ఇటీవల సమీక్షలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులను కేటాయించాలని అధికారులకు తెలిపినట్లు వివరించారు. ప్రణాళికల రూపొందిన వెంటనే పనులు నిర్వహిస్తా మన్నారు. టిడిపి ఆధ్వర్యంలోనే దళితులకు న్యాయం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పేదల సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తి అని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఎమ్మెల్యే రవికుమార్ నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీలు బాసటగా నిలవాలన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-మందస: ఐక్యపోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్. అమ్మన్నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతిలు అన్నారు. ఆదివారం సాయికమల్ కళ్యాణ మండపంలో మండల మహాసభ నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ కె కేశవరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ జీడీ కార్మికులు, రైస్ మిల్లు కార్మికులు, హమాలీలు తీవ్రమైన శ్రమ దోపిడీకి, ఆర్థిక దోపిడీకీ గురవుతున్నారని అన్నారు. పి యఫ్, ఇ యస్ ఐ, బోనస్ గ్రాట్యూటీ వంటి కార్మిక చట్టాలు యాజమాన్యాలు అమలు చేయడం లేదని, కార్మికులు భద్రత లేకుండా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. జీడి, రైస్ మిల్ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని కళాసీలకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, తదితర స్కీం వర్కర్స్ కు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. భవన నిర్మాణ కార్మికులు, కళాసీలు, కార్మికుల పక్షాన అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పోరాటాలు, అనేక మంది త్యాగాల ఫలితంగా, ప్రజా ధనంతో నిర్మించబడ్డ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో లక్షల కోట్ల సంపదను అదాని, అంబానీలకు, విదేశీ, స్వదేశీ కార్పొరేట్‌లకు దోచి పెడుతున్నదని అన్నారు. సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు మట్ట.ఖగేశ్వరరావు మాట్లాడుతూ సంఘం ఉంటే రక్షణ కవచంగా ఉంటుందని హక్కులు సాధిం చుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచడాన్ని వ్యతిరేకించారు. కార్మికవర్గం అశేష త్యాగాలతో పోరాడి సాధిం చుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 కోడ్లుగా మార్చివేసిందని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చే యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.దిలీప్ కుమా ర్, జీడి సంఘం నాయ కులు తెప్పల.అజేయ్, యుటిఎఫ్ మండల అధ్య క్షులు జగదీష్ బడిత్య, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు తమ్మినేని.భాస్కరరావు, హరిపురం కార్మిక, రైతు నల్ల.షణ్ముఖరావులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మట్ట.ఖగేశ్వరరావు, మండల కన్వీనర్ గా కె.కేశవరావు, కో కన్వీనర్‌గా ఆర్.దేవేంద్ర, ఎస్.వల్లభరావు కమిటీ సభ్యులుగా కె.కృష్ణారావు, బి.మల్లేషు, ఆర్.ఏకాశి, జి.బాలమ్మ, బి.చంద్రావతి, బి.భారతి, తదితరులను ఎన్నుకున్నారు.

గాజుల దుకాణంలో అగ్ని ప్రమాదం

- షార్ట్ సర్క్యూట్ కారణమంటున్న అధికారులు
- సుమారు 15 లక్షల వరకు ఆస్తి నష్టం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక సైనిక్ నగర్, ఎన్టీఆర్ కాలనీ 10వ లైను సమీపంలో శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో డ్రెస్సెస్ బ్యాంగిల్స్ అండ్ ఫాన్సీ దుకాణం నుండి ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళితే రాత్రి 11 గంటల సమయంలో ఆ దుకాణంలో నుండి శబ్దాలు రావడాని స్థానికులు గమ నించారు. దీంతో దుకాణం వద్దకు వెళ్లి చూసేసరికి దుకాణం నుండి అగ్ని మంటలు చెలరేగుతుండడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే దుకాణదారుల యాజమాన్యానికి మరియు అగ్నిమాపక సిబ్బందికి స మాచారం అందజేశారు. వెంటనే ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది ఎస్ఎఫ్ఓ బి.సూర్యనారాయణ, ఎల్ఎఫ్ ఎం రమేష్ నాయుడు, ఎఫ్ఎం కె రాము, కే సంతోష్ కుమార్ చేరుకొని మంట లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్లనే జరిగిందని అధికారులు స్పష్టం చేశారు. దుకాణంలో ఉన్న గాజులు, వస్త్రా లు, ఫాన్సీ ఐటమ్ మొత్తం కాలీ బూడిదయ్యాయి. దాన్ని చూసిన దుకా ణదారులు ఒక్కసారిగా నేలకు ఒరిగి కన్నిమున్నేరు కార్చారు. దుకా ణంలో ఉన్న సరుకులు, ఫర్నిచర్, ఫ్రిజ్జు తో కలిపి మొత్తం ధ్వంశమై నట్లు వాటి విలువ సుమారుగా రూ. 10 నుండి 15 లక్షల రూపా యలు ఆస్తి నష్టం వాటిల్లిందని దుకాణదారులు రోదించారు. అనంతరం దుకాణదారులు మాట్లాడుతూ ఇప్పటికే చాలా వరకు అప్పుల్లో కూలికిపోయి ఉన్నామని, ఇప్పుడు ఇలాంటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం తో ఇంత ఆస్తి నష్టం వాటిల్లడాన్ని సహించలేకపోతున్నా మని దుఃఖాన్ని వ్యక్తం చేశారు. రాబోయే దసరా పండగకు సరుకులు అమ్మి కొంత అప్పును తీరుస్తామనే లోపు దేవుడు మాకు ఇంత అన్యాయం చేయడం భరించలేని బాధగా ఉందని దిగులు చెందారు. ప్రభుత్వం మా బాధను అర్థం చేసుకొని తమకు సహాయం అందించి న్యాయం చేయాలని దుకాణదారులు కోరుతున్నారు.

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు పలువురి ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని బలగలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం బలగలో సెప్టెంబరు ఆదివారం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా విభాగంలో ట్రైనీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. డూల్ వెట్, టాటా స్ట్రైవ్ బృందాల సహకారంతో, బలగ ఐటీఐ ప్రిన్సిపాల్ గొండు శంకర్ పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు విజయవంతంగా జరిగాయి. మహిళల కోసం పర్మినెంట్ విభాగంలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రత్యేక చొరవతో, ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యలకు కూడా టాటా కంపెనీ ప్రోత్సహిస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగాలతో పాటు ఉన్నత చదువులను ప్రోత్సహిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు ప్రకటించడంపై హాజరైన మహిళా అభ్యర్థులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, హెచ్.ఆర్.బృందం ప్రతినిధులు, టాటా స్ట్రైవ్, డూల్ వీట్ బృందం సభ్యులు, టీడీపీ నాయకురాలు అంబటి లక్ష్మీ రాజ్యం, ఏడీ డీఎల్టీసీ రామ్ మోహన్, టీపీవో డీఎల్టీసీ రఘురామ్, తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు, నైపుణ్యాభివృద్ధికి ఈ ప్రయత్నం ఒక కీలకమైన ముందడుగుగా పరిగణించనుంది.

పదేళ్ల నాటి విద్యుత్ బకాయిలు ఇప్పడెలా చెల్లించేది?

మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు లేవనెత్తిన సభ్యులు

విశాలాంధ్ర-సోంపేట: ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అధ్యక్షతన ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అనేక సమస్యలను ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కూటమి సర్కార్‌లో అధికారుల తీరుతెన్నులపై పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. ఇందులో భాగంగా 2014-19 కాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో గ్రామపం చాయతీలకు విద్యుత్ బల్బుల నిర్వహణ చేపట్టిన ఈఈఎస్ఎల్ కంపెనీ ప్రస్తుతం పంచాయతీలకు బకాయిలు తీర్చమంటూ నోటీసులు జారీ చేయడం పట్ల పలువురు సర్పంచ్‌లు ధ్వజమెత్తారు. అప్పటి పాలకులు, అధికారులు చేసిన తప్పిదాలకు ప్రస్తుత పాలకులపై భారం మోపడం ఎలా సాధ్యమంటూ బిఆర్‌సి పురం సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ, ఎకువూరు సర్పంచ్ బట్టి మాధవరావు ప్రశ్నించారు. ఇప్పటికే పంచాయతీల్లో నిధుల కొరతతో అభివృద్ధి లేకుండా ఉందని దానికి తోడు ఇటువంటి బకాయిలు చెల్లించాలంటూ పంచాయతీల్లో ఒత్తిడి తీసుకు రావడం తగదని అన్నారు. పలాసపురం సర్పంచ్ తడక జోగారావు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో కొత్తగా పునాదులు ప్రారంభిస్తున్న లబ్ధిదారులకు పనులు చేయవద్దంటూ అధికారులు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. పంచాయతీ స్థలంలో ఒక మారుమూల బతుకు తెరువు కోసం ఏర్పాటు చేసిన షెడ్ విషయంలో రాజకీయ కక్షతో అధికారులు జెసిబితో షెడ్ తొలగించి వీరంగం సృష్టించారని విమర్శించారు. మిగతా చోట్ల పంచాయతీ స్థలాల ఆక్రమణలు అధికారులకు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. సోంపేట పట్టణంలో జలజీవన్ మిషన్ పనులు అసంపూర్తిగా నిలిపివేశారని అనేక వీధులకు కొళాయిలు ఏర్పాటు కాగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ పొదుగు కామేష్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. బారువ పంచాయతీలో గల గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీనివాస్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. మండలంలో పలు శాఖల అధికారులు ప్రోటోకాల్ విషయంలో పదవుల్లో ఉన్న వైసీపీ నేతలను ఆహ్వానించకుండా అవమానాలకు గురి చేస్తున్నారని ఇది ఎంత మాత్రం తగదని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద నిలదీశారు. కనీస పదవుల్లో లేని టీడీపీ కార్యకర్తలకు గౌరవిస్తున్న నేతలు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అవమానపర్చడం ఎంతమాత్రం తగదని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓఈశ్వరమ్మ, ప్రత్యేక ఆహ్వానితుడు లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

నర్తుకు సత్కారం:

ఎమ్మెల్సీ నర్తు రామారావుకు ఈ సందర్భంగా ఎంపీపీ డాక్టర్ దాసు, జెడ్పీటీసీ తడక యశోద ఆధ్వర్యంలో దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్ఛాపురానికి చెందిన అనేక ముఖ్యమైన సమస్యలను పెద్దల సభలో ప్రస్తావించిన రామారావును అభినందించారు.

భద్రకాళి ఆలయంలో ఘనంగా దసరా పూజలు

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం పలాస పురం గ్రామ పొలిమేరల్లో వెలసిన శ్రీభద్రకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం దసరా పూజలను ఘనంగా నిర్వహిం చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మ వారికి విశేషమైన పూజలు నిర్వహిస్తున్నారు. పూజా కార్య క్రమాల అనంతరం భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు

కృత్రిమ అవయవాలకు దివ్యాంగుల ఎంపిక

విశాలాంధ్ర-మందస: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దిన వారో త్సవాల్లో భాగంగా శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ (విజయ నగరం) మదర్ చారిటబుల్ ట్రస్ట్ సొండిపూడి ఆధ్వ ర్యంలో ఆదివారం దివ్యాం గులకు కృత్రిమ అవ యవాలు ఎంపిక కార్యక్రమం మరియు ఉపకర ణాల పంపిణీ జరి గింది. కృత్రిమ అవయవాలు 32 మంది దివ్యాంగు లకు కొలతలు తీసుకోవడంతో పాటు ఇద్దరు దివ్యాంగులకు చంక కర్రలు ఇద్దరూ వృద్ధులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజవర్గ బిజెపి కార్యకర్తలు, గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ టెక్నీషియన్ కోటేశ్వ రరావు మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భం గా మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భాస్కర్ రావు మాట్లాడుతూ కాలు లేని దివ్యంగులకు నియోజవర్గంలో ఎక్కడ ఉండకూడదని.. నూటికి నూరు శాతం దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఇవ్వడం కోసం కంకణం కట్టుకున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డ్ మృతి



విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మేఘన హెూటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న బమ్మిడి దామోదర రావు (54) రోడ్డు ప్రమాదంలో శనివారం రాత్రి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వి వరాలు మేరకు మేఘన హెూటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న దామోదరరావు ఈ నెల 27వ తేదీ సాయంత్రం డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్ళేందుకు ఎన్.హెచ్-16రహదారి దాటుతుండగా, శ్రీకాకుళం నుండి టెక్కలి వైపు వెళ్తుతున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీ కొట్టగా, దామోదరరావు రహదారిపై పడిపో వటంతో తలకు బలమైన గాయం తగిలి, తీవ్రంగా రక్తస్రావమయ్యిందని అన్నారు. ప్రమాదవార్త తెలుసుకున్న 108 అంబులెన్స్‌పై నరసన్నపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా, ప్రాధమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి 9,53గంటలకు మృతి చెందారని పోలీసులు తెలిపారు. మృతుడు, దామోదరరావుకు భార్య, వీరమ్మ, ముగ్గురు కు మార్తెలు ఉన్నారు. ఈ ముగ్గురికి వివాహాలు కూడా జరిగాయని మృ తుని బంధువులు తెలిపారు. మృతుడు భార్య, వీరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్జిఎఫ్ దాతృత్వం



విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం గుజ్జుపుట్టుగ గ్రామానికి చెందిన మురిపాల దుర్యోధన లివర్‌కి సంబం ధించిన వ్యాధితో బాధ పడుతూ ఇ టీవల కాలంలో మృ తి చెందాడు. అతని మరణంతో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉందని గ్రామ యువత ఎస్జిఎఫ్ దృష్టికి తీసుకురావడంతో ఆ సంస్థ నిధి నుంచి 12 వేల రూపాయలు తక్షణ సహాయంగా కుటుంబ సభ్యు లకు అందజేసి తన దాతృత్వాన్ని చాటు కున్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ మరింత మంది దాతలు సహృదయంతో ముందుకు వచ్చి ఆ కుటుంబానికి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా భవాని పడిపూజ మహెూత్సవం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం పాకి వలస కనక దుర్గా దేవి ఆలయంలో ఆది వారం భవాని మాతలు, స్వాములు ఘనంగా పడి పూజా కార్యక్రమం నిర్వహించారు. గురు భవాని చంద్రమోహనరావు ఆధ్వ ర్యంలో భవాని మాతలు, స్వాములు ప్రత్యేక పూజలు చేసి, భజన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారు ఆదివారం మహా చండి రూపంలో పసుపు రంగు చీరలో భక్తులకు దర్శనమిచ్చారు. భవాని మాతలు సుందరంగా తయారు చేసిన అమ్మవారి నావ భక్తులకు అకట్టుకుంది. దేవి నవరాత్రులు సందర్భంగా అమ్మవారు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దీంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యే పూజలు నిర్వహిస్తున్నారు.

సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర :కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని మహాసింగి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముందు గ్రామ పంచాయతీ నిధులు సుమారు రూ. 4 లక్షల అంచనా వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు భూమి పూజ నిర్వహించారు ఈ సీసీ రోడ్ నిర్మాణ ప్రారంభోత్సవంలో టీడీపీ యువ నాయకులు లోతుగడ్డ ఇందిరా రామ్, ఎద్దు శ్రీను, మడపాన రాజారావు, కాదూరి వాసు,అల్లు మిన్నారావు జనసేన నాయకులు దారపు వినయ్ కుమార్ తో పాటు పలువురు జన సైనికులు పాల్గొన్నారు

శిష్టకరణ సంఘం నూతన అధ్యక్షునిగా సదాశివుని రాంబాబు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో ఆదివారం శిష్ఠకరణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరసన్నపేట శిష్టక రణ సం ఘం నూతన అధ్యక్షునిగా సదాశివుని రాంబా బు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా, రాజమహంతి గోవిందరావు, కోశాధికారిగా, బలివాడ కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా, రఘుపాత్రుని శ్రీధర్, ఏ. వి.వి.రమణమూర్తి, ఆర్.వి.రమణయ్య, అసోసి యేట్ ప్రెసింట్‌గా కుప్పిలి వైకుంఠరావు, కార్యదర్శులు, ఉరిటి శేఖర్‌రావు, ఆర్.కాళిదాస్, సదాశివుని సింహా చలం, ఎస్.ఎం.ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శిగా, చౌదరి రవికుమార్, జాయింట్ సెక్రట రీలుగా, చౌదరి కాంతారావు, బెహరా మోహనరావు, డబ్బీరు రవికుమార్, రఘుపాత్రుని సుజాత, ఉరిటి జగన్నా థం, ముఖ్య సలహాదారునిగా, సదాశివుని కృష్ణ, సలహాదారులుగా, బూరవెల్లి భాస్కరరావు, కస్పా ప్రసా ద్, సదాశివుని శ్రీనివాసరావు, ఉరిటి రాధాకృష్ణ, కుప్పిలి శ్రీనివాసరావు, ఎన్.రాజగోపాల్, యు. ఎన్. వి.ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, సదాశివుని రాంబాబు మాట్లాడుతూ శిష్టకరణ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా 199వ ఫిరంగి దళం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక జమ్ము జంక్షన్ సమీపంలో శ్రీకాకుళం జిల్లా ఫిరంగి దళం(రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీ) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ గన్నర్స్ భారతీయ సైన్యంలో 2వ అతి పెద్ద విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫిరంగి దళం సీనియర్ సభ్యులు, కెప్టెన్ నౌదురి సత్యన్నారాయణ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1947, 1948,1962, 1965, 1971, 1999 సంవత్సరాల్లో ఆపరేషన్ విజయ్, ఆపరేషన్ సింధూర్ వంటి యుద్ధాల్లో ఫిరంగి దళం తన సత్తా చూపించి, రెగిమెంట్ ఆఫ్ ఆర్టిలిటీ గాడ్ ఆఫ్ వార్, గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించారు. యుద్ధంలో విజేతలకు ప్రభుత్వం బ్యాటిల్ హానర్స్, గాలంట్రీ అవార్డ్ ఇచ్చి, సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరంగి దళం సభ్యులు, దేవలింగం సాంబశి వరావు, టంకాల రామారావు, తమ్మినాన కృష్ణారావు, సిహెచ్.వైకుంఠరావు, ఆరంగి ఆనందరావు పాల్గొన్నారు.

భగత్ సింగ్ సేవలను ఎన్నటికీ మరువలేనివి

విశాలాంధ్ర-టెక్కలి: భారత స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ సేవలను ఏనాటికి మరవలేనివని శాఖా గ్రంథాలయ అధికారిని బి రూపవతి అన్నారు. మండ లంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో భగత్ సింగ్ జ యంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈయన 1907 సెప్టెంబర్ 28న జన్మించారని భారత స్వ తం త్ర ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రతిభా విప్లవకా రుడు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో అగ్ని జ్వాలలు రేపిన విప్లవవీరుల్లో భగత్ సింగ్ ఒకరిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సహాయకురాలు అమ్మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూరియా లేని లోటు తీరుస్తున్న జిల్లేడు ద్రావణం

విశాలాంధ్ర-నరసన్నపేట: వరి పంటలో యూరియా లేని లోటును జిల్లేడు ద్రావణం తీరుస్తుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, పూజారి సత్యన్నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని దేవాది గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సాగు చేస్తున్న వరి పంటలో గ్రామానికి చెందిన గొండు సూర్యారావు, బాగిరెడ్డి రామారావు, గొండు లక్ష్మణరావు, యాల్ల రాజ్యలక్ష్మీ, శిమ్మ శ్రీనివాసరావు, ధర్మాన నరసిం హులు, గంగరాపు వెంకటరమణ, ధర్మాన శ్రీరాములు తదితరులు సుమారు 35ఎకరాల వరి పంటలో డ్రోన్ ద్వారా జిల్లేడు ద్రావణం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, సత్యన్నా రాయణ మాట్లాడుతూ రసాయనిక ఎరువైన యూరియాను రైతులు అత్యధికంగా వాడటం వలన వరి పంటకు పురుగు సోకుతుందని, ప్రకృతి వ్యవసాయం వరి పంటలకు సేంద్రియ ఎరువులైన జిల్లేడు ద్రావణాన్ని పిచికారి చేయటం వలనవరి చేను నల్లగా మారి, గింజ నాణ్యతగా తయారవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ, తోట రమణ, సిబ్బంది, కె.రాజేశ్వర మ్మ, కమలమ్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ ఆవిష్కరించిన ఎంపిపి మురళీధర్

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక వైసిపి కార్యాల యంలో ఆదివారం డిజిటల్ బుక్‌ను ఎంపిపి, ఆరంగి మురళీధర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో తీవ్రమైన అన్యాయానికి గురౌతున్న వైసిపి కార్య కర్తలకు, నాయకులకు డిజిటల్ బుక్ శ్రీరామ రక్షగా నిలు స్తుందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు 15నెలలుగా అరాచక పాల న సాగుతోందన్నారు. వైసిపి కార్యకర్తలు, నాయకులుపై అక్రమంగా కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కెసిహెచ్‌బి.గుప్తా, ముద్దాడ బైరాగినాయుడు, గురుగుబిల్లి రమణి, రాజాపు అప్పన్న, పాగోటి రాజారావు, కనుసు సీతారాం, నక్క తులసీరావు, మొజ్జాడ శ్యామలరావు, పొన్నాన ముసలినాయుడు, కల్లేపల్లి లక్ష్మణరావు, పట్ట ఠాగూర్, కోటిపల్లి శ్రీనివాసరావు, బొబ్బాది ఈశ్వరరావు, దండి జయప్రకాష్, పాగోటి గోవిందరావు, వైశ్యరాజు కేశవరాజు, పతివాడ గిరీశ్వరరావు, తోట అప్పారావు, రువ్వ వాసుదేవరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు.

విశాలాంధ్ర-కవిటీ: కవిటీ మండలం చండిపుట్టుగ గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం సోంపేట జోన్ శ్రీ సత్యసాయి భజన మండలి చండిపుట్టుగ ఆధ్వర్యంలో స్వామి వారి శత జయంతి వేడుకలు ను పురస్కరించుకొని గ్రామంలో విభిన్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 6 గంట ల నుండి సాయంత్రం ఆరు గం ట ల వరకు అర్ధ ఏకాహమ్ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చండిపుట్టుగ భజ న మండలి సభ్యులతో పాటు సోంపేట జోన్ నుండి 9 యూనిట్ల భక్తులు మరియు ఒరిస్సా మార్కొం డి భజన బృంద సభ్యులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి 1008 దీపాలతో దీపారాధన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పండి డిల్లేశ్వరావు మాష్టర్, కాశీ విశ్వనాధ ప్రసాద్, సోంపేట జోన్ కన్వీనర్, అధిక సంఖ్యలో మహిళలతో పాటు సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

డొక్కరి దండాసి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం జలంత్రకోట పంచాయ తీ మధుపురం గ్రామంలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన డొక్కరి దండాసి కుటుంబాన్ని మండల వైసీపీ నేతలు ఆదివారం పెద్ద సంఖ్యలో పరామర్శించారు. ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వైసీపీ నేతలు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాశి ధర్మారావు, మద్దు వెంకటరావు, ఎంఎస్‌పల్లి సర్పంచ్ సురేష్, పలువురు కార్యకర్తలు హాజరై మృతుడు దండాసి కుమారుడు,జలంత్రకోట సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందంతో మాట్లాడారు. ఆ కుటుంబానికి ప్రగా ఢ సానుభూతిని తెలిపారు. పరా మర్శించిన వారిలో సర్పంచ్ గనప సింహాచలం, మద్దు అభియాదవ్, ప్రకాష్‌చంద్రపండా, శ్రీకాంత్ గౌడో,తలగాన తిరుపతి, తదితరులు ఉన్నారు. మృతుడు దండాసి చిత్రప టం వద్ద నివాళులు అర్పించారు.

చిన్నారులు సెల్ ఫోన్లకే అడిక్ట్ అవుతున్నారు

- చిన్నారుల ఆకర్షణకు కారణాలు ఏమనుకుంటున్నారు
- బయట కనబడని రంగుల ప్రపంచాన్ని చూపిస్తాయి సెల్‌ఫోన్లు
- వివిధ ఆటలు, బొమ్మల ఆకర్షణతో వశపరచుకుంటున్న ఫోన్లు
- ఫోన్లు నుండి దూరం చేసే శక్తి తల్లిదండ్రులు,

విశాలాంధ్ర-టెక్కలి: ఈ మధ్యకాలంలో చిన్నారులు, పెద్దలు సెల్ ఫోన్లుకు అడిక్ట్ అవుతూ అనేక ఆరోగ్య, ఇతర సమస్యలు కోరుం డికొని తెచ్చుకునే పరిస్థితి కనబడుతోంది. ప్రస్తుత కాలంలో చిన్నారులలో డిజిటల్ స్క్రీన్ వినియోగం విపరీతంగా పెరుగుతుంది. దీంతో శారీరకంగా, మానసికంగా వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుంది. స్కూలు, కాలేజీల నుంచి రాగానే సెల్ ఫోన్లలో ముని గిపోతున్నారు. ఇలాంటివే వారికి ఎదిగే కొద్ది కంటి సమస్యలు, మెదడు, డిహైడ్రేషన్ ఇలా ఒకటి కాదు అనేక సమస్యలకు కారణ మవుతుందని అంటున్నారు నిపుణులు. ఒకప్పుడు చిన్నారులకు అన్నం తినిపించడానికి వారిని ఆడిస్తూ, పాటలు, కథలు, చంద మామను, కుక్క, కాకి మొదలగు వాటిని చూపిస్తూ తినిపించేవారు. కానీ ఇప్పటి పరిస్థితి అలా లేక ఫోన్‌లో పాటలు, బొమ్మలు ఆకర్షణ తో చూపిస్తూ తినిపిస్తున్నారు. అలాగే అల్లరి చేసినా, ఏడ్చినా తల్లిదం డ్రులు పనులు చేసుకునేంతవరకు అల్లరి చేయకుండా ఉండడానికి సెల్ఫోన్ ఇస్తూ పిల్లల నుండి ఇబ్బంది పడకుండా అలవాటు చేస్తున్నారు. కానీ పిల్లలు దానినే అలవాటు చేసుకుని ఫోను కు బానిసై అల్లరి, తినడం మానేయడం చేస్తున్నారు. ఈ సమయాన్ని కట్టడి చేయకపోతే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సెల్ ఫోన్ కు అడిక్ట్ అవ్వడానికి కారణం:

చిన్నారులు సెల్ ఫోన్‌కు అడిక్ట్ అవ్వడానికి ప్రధాన కారణం బయ ట ఆటలు ఆడకపోవడం వలనేనని, బయట ఆడుకునే సమయంలో చిన్నారులకు సెల్ఫోన్‌లాంటి భూతాన్ని పరిచయం చేస్తూ చిన్నారు లకు బానిసలు చేస్తున్నది తల్లిదండ్రులే అని నిపుణులు చెబు తున్నారు. ఒకప్పుడు పిల్లలకు బయట ఆడుకునేందుకు సమయాన్ని కేటాయిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేలా వాతావరణ కాలాలను అలవాటు చేస్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు దానికి భిన్నంగా సెల్ ఫోన్లో ఆటల ఆడుతూ తమ మెదడు, శరీర ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు.

మెదడుపై ప్రభావం:

సెల్ఫోన్ చూడడం అలవాటుగా మారితే భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఆహారం తినే టప్పుడు పిల్లలు మారం చేస్తున్నారని, వారి వల్ల పనులకు ఆటంకం కలుగుతుందని చెప్పి తల్లిదండ్రులు గంటల తరబడి వారి వద్ద ఫోన్లు వదిలేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదం అని చెబుతున్నారు. ఏడాది వయసు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు ఫోన్లు ఇస్తున్న తల్లిదం డ్రులు దానికి చెబుతున్న ఏకైక కారణం పిల్లాడు చెప్పినట్టు వినడం లేదని, తినడం లేదని, కానీ వాటికి పరిష్కారం ఫోన్ ఇవ్వడం కాదని, దీనివల్ల భవిష్యత్తులో సెల్ఫోన్ అడిక్షన్ లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు అంటున్నారు.

నేటి విద్యలో కూడా ఫోన్ ఒత్తిడి కారణం...!

నేటి విద్యారంగంలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించి ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెబుతూ తమ హెూమ్ వర్క్ లను వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆ వర్కులు చేస్తూ ఫోన్లుకు బానిసలు అవుతున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు తమకు పని కొచ్చిన విషయాన్ని నేర్చుకుంటున్నారులే అనుకుంటే... విద్య తో పాటు ఇతరు యాప్‌ల ద్వారా ఆన్లైన్ మనీ యాప్ లో యాప్ లలో డబ్బులు పెట్టే ఆటలు ఆడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును నాశ నం చేసుకుంటున్న విషయం మర్చిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మార్కులు కోసం విద్యార్థులకు ఫోన్ ద్వారా చదువు నేర్పిస్తూ బయట ఆటలకు దూరం చేస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో అయితే ఆటలు ఆడడానికి మైదానాల లేవు... కానీ తమ ర్యాంకులు కోసం, స్కూల్‌ఫస్ట్ లు కోసం విద్యార్థులకు అధిక ఒత్తిడిని కల్పిస్తున్నారే తప్ప మానసికంగా శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారని విషయం మర్చిపోతున్నారు. ఈ మధ్య పాఠశాలలైతే కనీసం ఆటలకు సమయం కేటాయించకుండా, మైదానం నుండి క్రీడలకు దూరం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. బయట కొంత సమయం ఆటలు ఆడుకుంటే పిల్లలు యొక్క మెదడు చురుకుగా పనిచేస్తూ తమ శారీరకంగా మానసికంగా అభివృద్ధి పడుతూ ఆరోగ్యవంతంగా ఉంటారని, కానీ తల్లిదండ్రులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు కేవలం చదువు మీదే దృష్టి పెడుతూ ఫోను ద్వారా విద్యను నేర్పిస్తూ వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

సెల్ ఫోన్ నుండి బయటపడే మార్గాలు...

పిల్లలు ఉన్నప్పుడు తల్లిదండ్రులు కూడా అత్యవసరమైతే తప్ప ఫోన్లకు దూరంగా ఉండాలి. ఏమైనా బొమ్మలు కొనిచ్చి వాటితో ఆడుకునేలా చేయడం ద్వారా పిల్లలు అన్నం తినేలా చేయవచ్చు. సెల్ఫోన్ లోని ఆనందం దొరుకుతుందనే భావనను పిల్లల నుంచి బయటకు తీసేయాలి. ఆ ఆనందాన్ని వాళ్లకు బయట లభించేలా చేయాలి. ఇందుకోసం మైదానాలకు తీసుకువెళ్లి ఆటలు ఆడించడం, డాన్స్, యోగ వంటి తరగతులలో చేర్పించడం చేయాలి. పిల్లలను శారీరక శ్రమ కలిగించే కార్యక్రమాలలో భాగం చేయడం ద్వారా మాత్రమే ఈ తరహా అలవాటుకు దూరం చేసేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై తల్లిదండ్రులు దృష్టి పెడితే తప్పనిసరిగా తమ పిల్లలు కొంతమేరకు సెల్ ఫోన్ నుండి దూరంగా ఉంచవచ్చని వైద్య నిపుణులు అంటున్నారు.

డాక్టర్ వెర్షన్....

సెల్ ఫోన్ అధికంగా వినియోగించే చిన్నారుల్లో సోషలైజేషన్ పూర్తిగా దెబ్బతింటుంది. దీనివల్ల పిల్లలు అన్ని విషయాలలోనూ వెనక బడి పోతారు. ఏకాగ్రత లోపిస్తుంది. సెల్ ఫోన్ రేడియేషన్ వల్ల ప లు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. యూవీ కారణాలు పిల్లల కళ్ళను దెబ్బతీస్తాయి. కంటిలోని సున్నితమైన రెటీనా పై ప్రభావం చూపే అవకాశం ఉంది. సెల్ఫోన్ స్క్రీన్ వెలుతురుతో కంటి చూపు క్రమంగా తగ్గుతుంది. కొందరు చిన్నారులు ఫోన్ తో ఎక్కువ సమ యం గడపడం వల్ల మాటలు కూడా మరిచిపోతారని, తల్లిదం డ్రులు కూడా దీనిని గుర్తించలేకపోతు న్నారని, సెల్‌ఫోన్‌కు పిల లను దూరంగా ఉంచాలని వైద్య నిపుణు లు డాక్టర్ శ్రీనుబాబు చెబుతున్నారు.

డాక్టర్. సీపాన. శ్రీనుబాబు
(ఎమ్మెస్ జనరల్ సర్జన్,
జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్)

సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెర్షన్:

ఒకప్పుడు చదువుతోపాటు ఎక్కువ శాతం క్రీడలు బయట ఆడించేవారు. ప్రస్తుతం పిల్లలు వాటిని పూర్తిగా మర్చిపోయి సెల్ ఫోన్ తోనే ఆటలు ఆడుతూ తమ ప్రయాణాన్ని ఎక్కువ శాతం కొనసాగిస్తున్నారు. అప్పటి రోజుల్లో కేవలం పుస్తకాల ద్వారా మాత్రమే చదువులు ఉండేవని, కానీ నేటి సమాజం మార్పులు చెందుతూ వస్తుంది. బయట మైదానంలో క్రీడలు పిల్లలకు ఆడించడం వలన వారి మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉంటారని, తప్పనిసరిగా కొంత సమయం పిల్లలకు సెల్ ఫోన్ ను దూరం ఉంచి బయట ఆటలకు పంపించాలని రిటైర్డ్ సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు కె. రఘునాధరావు చెబుతున్నారు.

-కె. రఘునాధరావు.
రిటైర్డ్ అండ్ వ్యాయామ ఉపాధ్యాయులు

అన్యాయానికి గురైనవారికి డిజిటల్ బుక్

వైసీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరించిన పేరాడ తిలక్

విశాలాంధ్ర-టెక్కలి: టిడిపి పాలనలో అన్యాయానికి గురైన వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ నిలు స్తుం దని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని స్థానిక వైసీపీ పార్టీ కార్యాల యంలో ఆదివారం అన్యాయానికి గురైన వైసీపీ కార్యకర్తల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించిన డిజిటల్ బుక్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా తిలక్ మాట్లాడుతూ గ్రామాలలో కూటమి నాయకుల కక్షలు, వేధింపులకు డిజిటల్ బుక్ భరోసాగా నిలిచి కార్యకర్తల్లో ఆత్మశైర్యం నింపుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఇకనుండి కూటమి నాయకులు చేసిన దాడులు బుక్ లో నమోదు చేస్తామన్నారు. డిజిటల్ బుక్ వినియోగంపై కార్యకర్తలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, గ్రామాలలో జరిగిన సంఘటనలను ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నందిగాం ఎంపీపీ ఎన్ శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాలి జడ్పిటిసి దుబ్బ వెంకటరావు, వైసీపీ నాయకులు సత్తారు సత్యం, ఎస్ హేమసుందర్ రాజు, తమ్మిరి ఫలుగునారావు, తమన్నాగారి కిరణ్, బుడ్డ మోహన్ రెడ్డి, ఎన్ సత్యరాజ్, ఎం గణపతి రావు, ఏ రాహుల్, రవికుమార్ గాంధీ, పి వెంకటరావు, ఆర్ రామిరెడ్డి, కే అజయ్, మోహన్ రెడ్డి, ఆర్ జగన్మోహన్, కే కామేష్, పి మోహన్ రావు, సాబతో, బి కార్తీక్, బి రాజేష్, తమ్మయ్య, ఎస్ వాసు, జి సోమేశ్, ఏ విష్ణు, బి వెంకటరమణ, బి గోపాల్, టీ జగ్గారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-టెక్కలి: ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి పాల్గొని జ్యోతి ప్రజ్వాల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం నరేంద్ర మోదీని స్మరిస్తూ రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు లు నడుపూరి లక్ష్మీనారాయణ, ప్రోగ్రం ఇంచార్జ కొర్ర బాలకృష్ణ, జన్ని కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, నందిగాం, కోటబొమ్మాలి, సంతబొమ్మాళి మండల అధ్యక్షులు జయ జోగారావు, రెడ్డిరాజు, మెట్ట తిరుమలరావు, నియోజవర్గ నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు, చిన్నారావు, జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు సంపత్ రావు రమేష్, వడిస బాబురావు (ఆర్మీ), పినిమెంటు ఉమా బాబు, నాగేంద్ర, మహేష్, ఏబీవీపీ మదన్, కిషోర్, నీలయ్య, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్ధన, దుర్యోధన, ముకుందరావు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ విజయ్, సుధీర్, శ్రీను, పద్మ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

సీఎం చంద్రబాబు కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం నియోజకవర్గం లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకోవాలని, పలు సమస్యలను ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలోని పలు కీలక సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. గత కొన్నేళ్లుగా చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయా లని ముఖ్యమంత్రిని కోరారు.ఆమదాలవలస రైల్వే స్టేషన్ నుంచి పాలకొండ రోడ్డు వరకు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ముఖ్యమం త్రి దృష్టికి తీసుకెళ్లారు. రహదారి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి, నిర్మాణం చేపడితే ప్రయాణికుల కష్టాలు తీరుతాయని విజ్ఞప్తి చేశారు. కళింగపట్నం ప్యాసింజర్ జెట్టీ నిర్మాణానికి సంబం ధించి గత ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల పనులు నిలిచిపోయాయని, ఈ విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆయన తెలిపారు. ఈ జెట్టీ నిర్మాణానికి సంబంధించి కేంద్ర మత్స్య శాఖ మంత్రిని గతంలో కలిసినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని తెలియజేశారని పేర్కొన్నారు. అందువల్ల, జెట్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. సమర్పించిన ఈ మూడు ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఈ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అనంతరం మీడియాకు తెలిపారు.

సెలవుల్లో చదువును నిర్లక్ష్యం చేయరాదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పండగశెలవుల్లో కొద్ది సమయం ఆటలు, మరి కొద్ది సమయం బంధువులతో గడపడంతో పాటు మిగిలిన సమయంలో చదువుకో వాలని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు శాంత కుమారి అన్నారు. అమె ఆది వారం తోటి ఉపాధ్యాయులతో కలిసి తమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రామాలు అయిన చరణదాసుపురం, రామకృష్ణాపురం, కొత్తపల్లి గ్రామాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల చదువును పరిశీలించారు. శెలవులు ఇచ్చారు కదా అని ఆటలు, పాటలతో గడపకుండా 10వ తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతుండడంతో చదువుకోవాలని అమె విద్యార్థులకు సూచించారు. అమెతోపాటు ఉపాధ్యాయులు గౌరి, షణ్ముఖరావు, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

ఇంటర్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పలాస: పలాస రైల్వే గ్రౌండ్ లో ఆదివారం అండర్ 12 ఇయర్స్ క్రికెట్ ప్రారంభమైంది. ఇందులో 10 క్రికెట్ టీమ్ లు పాల్గొంటున్నాయి. ఆంధ్ర, ఒరిస్సా క్రికెట్ అభిమానులు మరియు రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ నాయకులు పాల్గొని.. నరసన్నపేట యంగ్ క్రికెట్ అసోసియేషన్.. ఆర్ జె క్రికెట్ క్లబ్ పలాస మధ్య మ్యాచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ ఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ సిర్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఆటలు మనిషికి మానసిక ,శారీరక ఆనందాన్నిస్తాయని తెలిపారు.గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల.గోపాల్ మాట్లాడుతూ క్రీడలు గెలుపు, ఓటములు మనుషుల ఎలా స్పందించాలని తెలియజేస్తావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ యూనియన్ నాయకులు పి వి వి రావు, విక్రమ్ రామారావు, ఆర్ భీమారావు, బి వై బి ఎం నాయుడు, రవి చౌదరి దువ్వాడ, ఆర్ భాస్కర్ రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇలియాస్ అహ్మద్ డిస్ట్రిక్ట్ మెంటర్, క్రికెట్ కోచ్ లు జగదీష్, శ్రీనివాస్ ఇంటర్ స్టేట్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గామస్థాయిలో కార్యకర్తల విశ్వాసమే పార్టీకి ఊపిరి

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామస్థాయిలో కార్యకర్తల విశ్వాసమే పార్టీకి ఊపిరిన జనసేన పార్టీ నాయకులులు కలాపు రంజిత్ కుమార్ అన్నారు. మండల కేంద్రం సాల్వకోటలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల ఉత్స వాలలో పాల్గొన్నారు. అమ్మను దర్శించి ఆశీస్సులు అందు కున్నారు ఆయనతోపాటు మండల జనసేన పార్టీ నాయ కుల బచ్చల పృథ్వి, మాజీ ఎంపీటీసీ కోన వెంకటేశ్వ రరావు, టిడిపి నేతలు లోపింటి రాము, డోల ఘన, గొంటిటి ఎర్రయ్య, కలింగపట్నం చలపతిరావు, నేతింటి డిల్లేశ్వరరావు, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

పలాస నియోజకవర్గంలో

సరికొత్త రాజకీయ శక్తులు రానున్నాయా..?

విశాలాంధ్ర-పలాస: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పలాస ప్రాంతానికి ఒక రాజకీయ చరిత్ర ఉంది. గతంలో ఈ ప్రాంత నాయకులే జిల్లాను శాసించే స్థితికి ఎదిగారు. రాజకీయ కురువృద్ధులు, దివంగత నేతలు బెండి కూర్మన్న, నిచ్చర్ల రాములు, హనుమంతు అప్పయ్య దొర.. డాక్టర్ డాక్టర్ కణితి విశ్వనాథం, మజ్జి తులసీదాస్, మజ్జి నారాయణరావు, మజ్జి శారద, డాక్టర్ రేవతిపతి, జుత్తు జగన్నాయకులు ఎన్నో రాజకీయ పదవులు అనుభవించి జిల్లా.. నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వారి సాంగత్యంలో ఎంతో మంది రాజకీయ నాయకులు ఉద్భవించారు. వీరి హయాంలో కూడా ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారు. అయితే దివంగత నేతల తదంతరం వారి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించలేకపోవడం ఈ ప్రాంతంలో ఆ లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పలాస నియోజకవర్గం పరిధిలో రాజకీయ పరిస్థితులు ఎప్పుడు ఏ విధంగా మారుతాయో అంతు చిక్కని రహస్యంగా మారింది. నియోజకవర్గంలో కొత్త రాజకీయ శక్తులు తెర మీదకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఏ పార్టీ పరంగా రాజకీయ ప్రవేశాలు దొరుకుతాయో బయటకు తెలియడం లేదు. దివంగత నేతలు శ్రీకాకుళం మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథం,హనుమంతు అప్పయ్య దొర కుటుంబాల నుంచి వారసులుగా వీరి కుమార్తెలు గాని అల్లుళ్లు గాని రాజకీయాల్లోకి వస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గం కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే వివిధ పార్టీల రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా మారాయి.డా. కణితి, హనుమంతు కుటుంబాల నుంచి వారసులు రాజకీయ ఆరంగేట్రం జరిగితే నియోజకవర్గం పరిధిలో రాజకీయాల్లో పెను మార్పులు జరిగే అవకాశాలు లేకపోలేదని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన ఈ రెండు కుటుంబాలకు రాజకీయంగా సమాజంలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోనూ శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో వీరికి సత్ సంబంధాలు ఉన్నాయి. డాక్టర్ కణితి..హనుమంతులకు ప్రత్యేక రాజకీయ నేపథ్యం ఉండటం వల్లే ఈ ప్రాంతంలో వీరి శిలా విగ్రహాలు నెలకొల్ప బడ్డాయి. ప్రతి ఏడాది జరిగే వీరి జయంతి.. వర్ధంతి కార్యక్రమాలకు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు..అభిమానులు హాజరవుతూ నివాళులర్పిస్తారు. ఇటీవల కాలంలో డా. కణితి.. హనుమంతు కుటుంబాలకు చెందిన సభ్యులు సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిలో భాగంగానే డా. కణితి కుటుంబీకులు పలాసలోని ప్రభుత్వ విద్యా సంస్థ అభివృద్ధి కోసం ఆర్థిక సాయం చేస్తున్నారు. అంతే కాకుండా డా. కణితి విశ్వనాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఐటిఐ విద్యాసంస్థను దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన కాలంలో ఆస్తులు భవనాలతో పాటు ప్రభుత్వానికి ఉచితంగా అప్పగించారు. ఇప్పటికీ ఈ విద్యా సంస్థ ప్రగతి పథంలో నడుస్తోంది. ఇది ఇలా ఉండగా పలాస నియోజకవర్గం కు కొత్త రాజకీయ శక్తులు రానున్నాయా..? అవుననే అంటున్నారు దొర.. కణితి అభిమానులు. మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్య దొర రెండో కుమార్తె కల్పన భర్త ఉప్పాడ సుధాకర్ ఏలూరులో ఉన్నత ఉద్యోగం చేస్తున్నారని త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా మామయ్య దొర వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే డాక్టర్ కణితి విశ్వనాథం కుమార్తె శారద తన భర్త దేవరకొండ రాజేష్ తో ప్రస్తుతం ఆస్ట్రేలియాలో వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. వీరు డాక్టర్ కణితి పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆయన కుమారుడు రాజేంద్ర తో కలిసి పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. త్వరలో పలాస జిల్లా కేంద్రంగా ఏర్పడవచ్చని ప్రచారం జరుగుతుండడంతో పాటు నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉండటంతో వీరు తమ రాజకీయ భవిష్యత్తును కొనసాగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సుధాకర్ దంపతులు పలాస నియోజకవర్గం పరిస్థితులను సిపిఐ సీనియర్ నాయకులు చాపర సుందర్ లాల్ తో చర్చించి ఒక అవగాహనకు వస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పలాస రాజకీయ ముఖచిత్రం మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పాలపోలమ్మ తల్లిని దర్శించుకున్న తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస లో కొలువై యున్న శ్రీ పాల పోలమ్మ తల్లి అమ్మవారిని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవ హారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు దర్శిం చుకున్నారు. శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు చండిక దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని ఆదివారం తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు అనంతరం అమ్మవారికి కుటుంబం సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అంద జేశారు

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-టెక్కలి: మేజరు పంచాయతీ పరిధిలోని గోపినాధపురం ప్రాంతంలోని కిల్లేడు చెరువు సమీపంలో ఒక విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని స్థానికులు అంటున్నారు. విద్యుత్ స్తంభం ఒక పక్కకు ఒరిగిపోయి ఉండడంతో పాటు శిథిలావస్థకు చేరుకోవడంతో కింద పడిపోయే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అధి కారులు స్పందించి విద్యుత్ స్థంబాన్ని మార్పు చేయాల ని పలువురు కోరుతున్నారు.

తెప్పల కు సాహితీ కిరీటి జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-పలాస: హైదరాబాద్ బిర్లా ఆడిటోరియం లో ఆదివారం జరిగిన 36 ప్రపంచ రికార్డులు సాధించిన అంతర్జాతీయ తెలుఁగు సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక 155 వ జాతీయ కవిసమ్మేళ నం కార్యక్రమంలో భాగంగా శాహితీ పట్టభిషేకంలో పలాస కు చెందిన సీనియర్ రచయిత ,నటుడు ,జనజాగృతి వ్యవస్థాపక అద్యక్షులు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణ మూర్తి కి 'సాహితీ కిరీటి జాతీయ పురస్కారం'ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తిని శ్రీశ్రీ కళా వేదిక సిఈఓ కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ,జాతీయ అద్యక్షురాలు జి . ఈశ్వరీ భూషణం ,జాతీయ చీఫ్ ప్లానింగ్ అధికారి డా .టి .పార్థసారధి ,తెలంగాణ రాష్ట్ర అద్యక్షురాలు భాగ్యలక్ష్మి పాల్గొని దుశ్శాలువ్వాఖిక ,ప్రశంసా పత్రం ,పుష్ప మాల ,పగిడితో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భముగా కృష్ణమూర్తిని పలువురు సాహితీ వేత్తలు,అభిమానులు అభినందించారు .

విద్యార్థుల భవిష్యత్తు కోసం జెసిఐ

జోన్ ట్రైనర్ జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ బగాది

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. జెసిఐను పరిచయం చేసి, వారి భవిష్యత్తు దిశగా, మార్గదర్శకంగా నిలిచే ప్రత్యేక కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ కె.శివ శంకర్ సహకారంతో నిర్వహించామని, ప్రొవిజనల్ జోన్ ట్రైనర్ జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ బగాది పాల్గొన్నారని, అధ్యక్షులు సింగూరు. ప్రవీణ్ కుమార్ తెలిపారు. జెసిఐ ద్వారా యువతకు లభించే వ్యక్తిత్వ వికాసం, నాయకత్వం, వ్యాపారావకాశాలు, అంతర్జాతీయ అనుభవాలు, సమాజ సేవా అవకాశాలు వంటి అంశాలను జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ బగాది విశదీకరించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం జెసిఐ ముందుంటుందన్నారు. ఆయన ఉపన్యాసం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు మార్గం చూపిందని ప్రిన్సిపాల్ కె.శివశంకర్ హర్షవ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ అధ్యక్షులు జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ సింగూరు, సహకారం అందించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ సభ్యులు, జేసీ ఉర్లం.శివతేజ పట్నాయక్ పాల్గొన్నారు.